5. Members holding shares in demat form may update their email address with their depository participant as per the process prescribed by their DP.

**Tax on Dividend**

Pursuant to Finance Act, 2020, with effect from April 1, 2020, dividend declared and paid by the Company is taxable in the hands of shareholders and the Company is required to deduct tax at source (TDS) from dividend paid to the shareholders at the applicable rates (refer Finance Act, 2020 and amendments thereof). However, no withholding of tax is applicable if the dividend payable to resident individual shareholders having valid PAN is less than Rs. 5,000 p.a.

If the dividend paid to resident individual shareholder exceeds Rs.5,000 but the individual gives a declaration in Form 15G/ Form 15H, no TDS will be deducted. To facilitate this, the Registrar and Share Transfer Agent of the Company, Cameo Corporate Services Limited has enabled a shareholder web portal for submission of tax exemption form 15G/15H. Shareholders can submit their tax exemption form directly on portal by clicking on the link: https://investors.cameoindia.com

Please note that the Form 15G/15H should be uploaded on or before 31/08/2020 Failure to do so, will attract higher TDS rates as mentioned above.

**Members may also note :**

a) Voting Rights shall be in proportion to the Equity Shares held by the Members as on 31-08-2020 ("Cut-Off Date").
b) Remote e-voting commences at 9.00 A.M. on Friday the 4th September, 2020 and ends at 5.00 P.M. on Sunday the 6th September, 2020. During this period, Members holding shares as on the Cut-off Date, may cast their votes electronically.
c) Those Members, who will be present in the AGM through VC/OAVM facility and have not cast their vote on the resolutions through remote e-voting and are otherwise not barred from doing so, shall be eligible to vote through remote e-voting system during the AGM.
d) Members who have cast their votes by remote e-voting prior to the AGM may also attend and participate in the AGM through VC/OAVM but shall not be entitled to cast their votes again.

6. In case you have any queries or issues regarding attending AGM & e-Voting, you may refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at http://www.evotingindia.com, under help section or write an email to helpdesk.evoting@cdslindia.com or contact Mr.Nitin Kunder (022- 23058738 ) or Mr.Mehboob Lakhani (022-23058543) or Mr.Rakesh Dalvi (022-23058542). Alternatively, members may write to the Company Secretary at email id: investors_grievances@ril.co.in or contact at telephone number: 044-28478585.

**For RAMCO INDUSTRIES LIMITED**

**Corporate Office :**
**RAMCO INDUSTRIES LIMITED**
**98-A, Dr. Radhakrishnan Road**
**Mylapore, Chennai 600 004**
19.6.2020

**S. BALAMURUGASUNDARAM**
**COMPANY SECRETARY & LEGAL HEAD**

## రాజ్యసభ సభ్యులు అమర్ సింగ్ మృతి

**న్యూఢిల్లీ :** రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి, సమాజ్‌వాదీ పార్టీ మాజీ నాయకుడు అమర్ సింగ్(64) మృతిచెందారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన కొన్ని నెలలుగా సింగపూర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం మృతిచెందారు. పలు సంవత్సరాలుగా అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను ఈ ఏడాది మార్చిలో సింగపూర్‌లో చికిత్స అందిస్తున్నారు. 1956 జనవరి 27న ఉత్తర్ ప్రదేశ్‌లో జన్మించారు. యూపీలో సమాజ్ వాదీ పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ఉత్తరప్రదేశ్‌లో క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్న ఆయన 1996, 2003లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే, ఎస్పీ నేత ములాయం సింగ్‌తో వచ్చిన విబేధాల కారణంగా 2010లో పార్టీకి, పదవులకు రాజీనామా చేశారు. అనంతరం ఆయనను బహిష్కరిస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకుంది. 2011లో సొంత పార్టీ రాష్ట్రీయ లోక్ మంచ్ (ఆర్ఎల్ఎం)ను నెలకొల్పారు. అయితే, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయారు. ఉత్తరప్రదేశ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన అభ్యర్థిత్వానికి ములాయంసింగ్ మద్దతివ్వటంతో రాజ్యసభకు గెలుపొందారు. ఆయన మృతిపట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సమాజ్‌వాది పార్టీ చీఫ్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## 'కోర్టు ధిక్కారం'కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్

**న్యూఢిల్లీ :** కోర్టు ధిక్కారం చట్టం 1971లోని సెక్షన్ 2(సి)(ఐ)కి వ్యతిరేకంగా ప్రముఖ జర్నలిస్టు ఎన్ రామ్, కేంద్ర మాజీ మంత్రి అరుణ్ శౌరీ, ఉద్యమవేత్త-న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగ మౌళిక స్వభావానికి వ్యతిరేకంగా ఉందని పిటీషనర్లు తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన మాట్లాడే హక్కు, భావవ్యక్తీరణ స్వేచ్ఛపై ఈ సెక్షన్ వ్యతిరేక ప్రభావం చూపించే అవకాశం ఉందని, కొన్ని నిబంధనలు రద్దు చేయాలని కోరారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం(టీకేజీకేఎస్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.బాలరాజు గౌడ్, యంవి. రమణ శనివారం ఆబ్కారిశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఆన్‌లైన్‌లో వినతి పత్రం సమర్పించారు. జులై 24 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి గీత కార్మికుల సమస్యలను తెలుసుకుని 21 డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అయన పంపించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయడంతో పాటు, జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనీ, కల్లుగీత ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు.

## కరోనా అనుమానం.. వృద్ధ దంపతుల ఆత్మహత్య

**నవతెలంగాణ- పంజాగుట్ట**

మహమ్మారి కరోనా ఎటునుంచి వస్తుందో తెలియదు.. ఇంట్లో ఒక్కరికి వస్తే అందరినీ కాటేస్తుంది.. ఈ క్రమంలో ఓ వృద్ధ దంపతులు పది రోజులుగా జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. తమకు కరోనా ఉందేమోనని.. తమ ద్వారా కుటుంబ సభ్యులందరికీ వచ్చే ప్రమాదముందని భావించిన ఆ దంపతులు కూల్‌డ్రింక్‌లో విషం కలుపుకుని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ హృదయవిదారక ఘటన శనివారం హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. ఖైరతాబాద్‌లోని ఎంఎస్ మక్తాలో నివాసముంటున్న దంపతుల (భర్తకు 63, భార్యకు 60వయస్సు)కు ఇద్దరు కుమారులు. దంపతులిద్దరూ పది రోజులుగా తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. తమకు కరోనా వచ్చిందేమోనని భయాందోళనకు గురయ్యారు. తమ వల్ల కుటుంబీకులు ఎక్కడ బలవుతారోనని ఆందోళనకు గురై కూల్ డ్రింక్‌లో విషం కలుపుకుని తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు వారి కుమారుడు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## హెల్మెట్‌లకు బీఐఎస్ తప్పనిసరి

### ముసాయిదా విడుదల చేసిన కేంద్రం

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

ద్విచక్ర వాహన చోదకులు ఇకపై తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హెల్మెట్‌లనే వాడాలి. లేకుంటే భారీగా జరిమానాలు విధిస్తారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వశాఖ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాంతక గాయాలను తగ్గించడం కోసం ఈతరహా నిర్ణయం తీసుకున్నట్టు ముసాయిదాలో పేర్కొన్నారు. దేశంలో ద్విచక్ర వాహన చోదకులకు బీఐఎస్ సర్టిఫికెట్ ఉన్న నాణ్యమైన హెల్మెట్లు మాత్రమే తయారు చేయడానికి, విక్రయించడానికి వీలవుతుందని వివరించారు. కేంద్రం ప్రకటించిన ముసాయిదా నోటిఫికేషన్‌పై సూచనలు, సలహాలను ఈనెలాఖరు నాటికి ప్రజలు పంపవచ్చని పేర్కొన్నారు. జాయింట్ సెక్రటరీ(ఎమ్‌వీఎల్), రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ, రవాణాభవన్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110001 (ఈ-మెయిల్ jspb-morth@gov.in) చిరునామాకు తమ అభిప్రాయాలు పంపవచ్చని తెలిపారు.

## రిమ్స్ కొవిడ్ వార్డు నుంచి 10 మంది పరార్

**నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్**

గత కొన్ని రోజులుగా ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా చర్చనీయాంశమవుతుండగా.. శనివారం మరో ఘటన కలకలం రేపింది. కోవిడ్ వార్డు నుంచి 10 మంది బాధితులు సిబ్బంది కండ్లు గప్పి పరారయ్యారు. అందులో ముగ్గురికి పాజిటివ్ ఉన్నట్టు, మిగతా ఏడుగురికి సంబంధించి రిపోర్టులు రావాల్సి ఉన్నట్టు తెలిసింది. శనివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆస్పత్రి సిబ్బంది ఎమర్జెన్సీ వార్డులో విధులు నిర్వర్తిస్తుండగా ఈ పది మంది తప్పించుకున్నట్టు అధికారులు చెబుతున్నారు.

## మా సిబ్బందికి కరోనా పాజిటివ్ లేదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చంచల్‌గూడ జైలు సిబ్బందిలో ఎవ్వరికీ కరోనా పాజిటివ్ రాలేదని చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ డాక్టర్ డి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్రికల్లో ప్రచురితమైన వార్తలో వాస్తవం లేదని తెలిపారు.

# సచివాలయంపై పకడ్బందీ వ్యూహం

### నియంత్రిత సాగుపైనా మాటామంతి
### విద్యార్థుల భవిష్యత్తు గురించీ చర్చ
### ఐదున మంత్రివర్గంలో కీలకాంశాలివే

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రంలో ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్న పలు అంశాలపై విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని టీఆర్ఎస్ సర్కార్ భావిస్తున్నది. ఇందుకోసం పావులు కదుపుతున్నది. ఇటీవల కరోనా మొదలుకుని వ్యవసాయంలో నియంత్రిత సాగు విధానం, కొత్త సచివాలయం నిర్మాణం తదితర విషయాలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. కరోనా నేపథ్యంలో పాఠశాలలు, కాలేజీలు ఇంకా తెరుచుకోలేదు. విద్యార్థుల భవిష్యత్ మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఆయా తరగతులు, మేధావుల నుంచి ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు తీసుకునేందుకు సమాయత్తమవుతున్నది. ఈ తరుణంలో వచ్చే బుధవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. సచివాలయ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నది. ఈ మేరకు ఎలాంటి రాజకీయ, అధికారిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నమోదై. నివేదిక ఇవ్వాలని ఆదేశించిన విషయం విదితమే. హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలై అనంతరం గ్రీన్‌సిగ్నల్ రావడంతో కూల్చివేత పనులు వేగంగా ముగించే ప్రయత్నంలో ప్రభుత్వమున్నది. మంత్రివర్గ సమావేశంలో దీనిపై పక్కా వ్యూహాన్ని రూపొందించాలని భావిస్తున్నది. కొత్త డిజైన్లను సైతం ఇప్పటికే తమిళనాడు సంస్థ ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం కేసీఆర్ సైతం ఇప్పటికే పరిశీలించారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. క్యాబినెట్‌లో చర్చకుపెట్టి ఆమోదం తీసుకోనున్నారు. ఇదిలావుండగా వ్యవసాయంలో కొత్త వ్యవసాయ పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సర్కారు చెప్పిన పంటలనే రైతులు సాగుచేసేలా ఒత్తిడి తెచ్చింది. చేయకపోతే రైతుబంధు ఆపేస్తామని అల్టిమేటమ్ ఇచ్చింది కూడా. నియంత్రిత విధానం పేరుతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. అయితే రైతులు, రైతు సంఘాల నుంచి ఒకింత వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై మరోమారు క్యాబినెట్‌లో ఆలోచించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్టు సమాచారం. కరోనా విశ్వరూపం దాలుస్తున్నది. శనివారం గతంలో ఎన్నడూలేనివిధంగా 2 వేల కేసులకుపైగా నమోదయ్యాయి. మరణాలూ

పెరిగాయి. దీనిపై పూర్తిస్థాయిలో క్యాబినెట్‌లో సమీక్షించి టెస్టులు పెంచడం, వైద్యారోగ్యశాఖలో మరిన్ని నియామకాలు చేసేలా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లోనూ కేసులు భారీగా పెరుగుతున్నాయి. పట్నం నుంచి పల్లెలకు వ్యాపించాయి. ఈనేపథ్యంలో ప్రతిపక్షాలు, రాజకీయపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. వీటిని ఎదుర్కోనేందుకు ప్రభుత్వం కరోనాపై దృష్టిసారించింది. కాగా విద్యారంగం పెద్ద సమస్యగా మారింది. విద్యార్థుల భవిష్యత్‌పై వారు, వారి తల్లీదండ్రులు ఆందోళనతో ఉన్నారు. జులై ముగిసింది. ఆగస్టులోకి వచ్చాం. అయినా విద్యాసంవత్సరం ప్రారంభం కాలేదు. ప్రయివేటు స్కూళ్లు, కాలేజీల్లో ఆన్‌లైన్ తరగతుల పేర భారీగా ఫీజులు వసూలు చేస్తూ హడావుడి చేస్తున్నారు. కాగా, పభుత్వ పాఠశాలు, కాలేజీల్లో చదువుతున్న పిల్లలు ఇంకా ఇండ్లల్లో ఎలాంటి విద్యా కార్యకలాపాలు లేకుండా ఉన్నారు. ఈనేపథ్యంలో వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ విషయమై పలు కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయనీ ఉన్నతాధికారులు చెబుతున్నారు. కొత్త సచివాలయం నిర్మాణంపై మరోసారి దీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. బడ్జెట్ పెరగనుందని అధికారులు సైతం అంటున్నారు. ఇంజినీరింగ్ ప్లాన్‌పై ఇంకోసారి సుదీర్ఘంగా చర్చించి తుది నిర్ణయం చేస్తారని సమాచారం. ఈమేరకు నూతన సచివాలయం నిర్మాణం, నియంత్రిత సాగు విధానం, కరోనా పరిస్థితులు, కరోనా నేపథ్యంలో విద్యారంగ పరిస్థితులపై సమగ్రమైన నివేదికలు ఒకటి, రెండు రోజుల్లో ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపాలని ఆదేశాలు వెళ్లాయి. ఈ అంశాలపై వచ్చే క్యాబినెట్ భేటి హాట్‌హాట్‌గా జరగనుందే ప్రచారం జరుగుతున్నది.

### డిగ్రీలు చేసి కూడా
# సంపూర్ణ విద్యార్థులు కాలేకపోతున్నారు

### విదేశీ విద్యాసంస్థలను ఆహ్వానిస్తున్నాం : మోడీ

**న్యూఢిల్లీ :** "దేశంలో జనాభా ఎక్కువగా ఉంది. ఇందులో బాగా చదువుకున్నవారు ఉన్నారు. కాని వారు చదివిన వాటిలో చాలా వరకు అది వారికి నిజజీవితంలో పనిచేయదు. డిగ్రీలు చేసి కూడా సంపూర్ణ విద్యార్థులు కాలేకపోతున్నారు" అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గత శతాబ్దాలలో భారతదేశం ఒక్కటే ఎక్కువ మంది ఉత్తమ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, సాంకేతిక వ్యవస్థాపకులను ప్రపంచానికి పరిచయం చేసిందని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతీయులు సేవలందిస్తున్నందుకు దేశ ప్రజానీకమంతా గర్వపడాలని వ్యాఖ్యానించారు. శనివారం స్మార్ట్ ఇండియా హ్యాకథన్-2020 గ్రాండ్ ఫినాలేను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో దేశం తన ప్రభావవంతమైన పాత్రను పోషించడానికి 21వ శతాబ్దం మరింత వేగంగా మారాలని అభిప్రాయపడ్డారు.

**యువత ఆలోచనలు దృష్టిలో పెట్టుకొని నూతన విద్యా విధానం**

"ఆన్‌లైన్ విద్యకోసం కొత్త వనరులను సృష్టించడం లేదా స్మార్ట్ ఇండియా హాకథాన్ వంటి ప్రచారాలు, భారతదేశవిద్య మరింత ఆధునికంగా మారాలి. ఇక్కడ ప్రతిభకు పూర్తి అవకాశం లభిస్తుంది. దేశానికి కొత్త విద్యా విధానం కొద్ది రోజుల క్రితం ప్రకటించబడింది. 21వ శతాబ్దపు యువత ఆలోచన, అవసరాలు, ఆశలు, ఆకాంక్షలను దష్టిలో ఉంచుకుని ఈ విధానం రూపొందించబడింది. ఇది కేవలం విధాన పత్రం మాత్రమే కాదు. 130 కోట్లకు పైగా భారతీయుల ఆకాంక్షల ప్రతిబింబం. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల నుండి ఒత్తిడి వచ్చినప్పుడు, వారు ఇతరులు ఎంచుకున్న విషయాలను చదవడం ప్రారంభిస్తారు" అని అన్నారు. "భారతదేశ విద్యావ్యవస్థలో ఒక క్రమబద్ధ మైన సంస్కరణ, విద్య ఉద్దేశం..కంటెంట్ రెండింటినీ మార్చే ప్రయత్నం జరుగుతున్నది. ఇప్పుడు విద్యావిధానంలో తీసుకువచ్చిన మార్పులు భారతదేశ భాషలు మరింత పురోగమిస్తాయి. మరింత అభివద్ధి చెందుతాయి. ఇది భారతదేశ జ్ఞానాన్ని పెంచడమే కాక, భారతదేశ ఐక్యతను కూడా పెంచుతుంది" అని అన్నారు. "భారతదేశంలోని గొప్పభాషలను ప్రపంచా నికి పరిచయం చేస్తుంది. విద్యార్థులు తమ ప్రారంభ సంవత్సరాల్లో వారి స్వంత భాషలో నేర్చుకోవడం చాలా పెద్ద ప్రయోజనం. జీడీపీ ఆధారంగా ప్రపంచంలోని టాప్ 20 దేశాల జాబితాను పరిశీలిస్తే, చాలా దేశాలు తమ మాతృభాషలో విద్యను అందిస్తున్నాయి." అని అన్నారు.

**విదేశీ విద్యా సంస్థలను ఆహ్వానించాం**

స్థానిక జానపద కళలు, విభాగాలకు, శాస్త్రీయ కళ, జ్ఞానానికి సహజమైన స్థలాన్ని ఇవ్వడం గురించి చర్చ జరుగుతుండగా, మరోవైపు విదేశీ విద్యా సంస్థలను కూడా భారతదేశంలో క్యాంపస్ తెరవడానికి ఆహ్వానించామని మోడీ తెలిపారు. స్మార్ట్ ఇండియా హాకథాన్ ద్వారా గత సంవత్సరాల్లో దేశానికి అద్భుతమైన ఆవిష్కరణలు వచ్చాయన్నారు.

# ఆర్థిక గణంకాలు బలహీనం

### జీఎస్‌టీ వసూళ్లలో క్షీణత
### జులైలో రూ.87,422 కోట్లు

**న్యూఢిల్లీ :** దేశంలో నెలకొన్న ఆర్థిక మందగమనానికి కరోనా తోడు కావడంతో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు భారీగా క్షీణించాయి. ప్రస్తుత ఏడాది జూలైలో 14.36 శాతం తగ్గుదలతో రూ.87,422 కోట్ల వసూళ్లకు పరిమితమయినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. ఈ గణంకాల ప్రకారం.. గతేడాది ఇదే నెలలో రూ.1.02 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. క్రితం జూన్ నెలలో రూ.90,917 కోట్ల వసూళ్లు జరిగాయి. గడిచిన జూలై స్థూల జిఎస్‌టి వసూళ్లలో సిజిఎస్‌టి కింద రూ.16,147 కోట్లు, ఎస్‌జిఎస్‌టి కింద రూ.21,418 కోట్లు, ఐజిఎస్‌టి రూ.42,592 కోట్లు, సెస్ రూ.7,265 కోట్ల చొప్పున నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 86 శాతంగా ఉంది. కాగా.. రూ.5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ ఉన్న పన్ను చెల్లింపుదారులకు 2020 సెప్టెంబర్ వరకు రిటర్నులను దాఖలు చేసేందుకు సడలింపు ఇచ్చినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది కూడా జులైలో వసూళ్లలో కొంత తగ్గడానికి కారణమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

**82 శాతానికి ఆర్థిక లోటు**

కరోనా సంక్షోభంతో ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం భారీగా తగ్గడంతో ఆర్థిక లోటు పెరిగినట్లు కేంద్రం వెల్లడించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వ పన్నుల్లో 32.6 శాతం మేర క్షీణించడంతో ఆర్థిక లోటు భారీగా పెరిగింది. 1999 నుంచి అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇది అత్యంత దారుణమైన ఆర్థిక లోటని నిపుణులు పేర్కొంటున్నారు. కరోనా మహమ్మారి కారణంగా దాదాపు మూడు నెలల పాటు లాక్ డౌన్ కారణంగా ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రభుత్వానికి రాబడి తగ్గింది. దీంతో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వార్షిక లక్ష్యంలో ఆర్థిక లోటు 83.2 శాతానికి చేరింది. జిఎస్‌టి వసూళ్లలో 53 శాతం తగ్గుదల చోటు చేసుకున్నట్లు ప్రభుత్వ గణంకాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం జిడిపి వద్ధి 40 శాతం మేర క్షీణించవచ్చని ఇప్పటికే కీలక ప్రయివేటు ఏజెన్సీలు అంచనా వేశాయి. జూన్ త్రైమాసికంలో కార్పొరేట్ ట్యాక్స్ రెవెన్యూ 23.2 శాతం తగ్గింది. ఉద్యోగాల కోత, వేతనాల కోత నేపథ్యంలో ఆదాయపు పన్ను వసూళ్లు 36 శాతం క్షీణించాయి. ఆదాయాలు తక్కువ నమోదు కావడంతో ఇది ఆర్థిక ఒత్తిడికి నిదర్శనమని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు.

# భారత్‌లో ఆరు నెలల కరోనా !

న్యూఢిల్లీ: గతేడాది చైనాలో కరోనా వెలుగు చూసిన అనంతరం ప్రపంచవ్యాప్తంగా వైరస్ మహమ్మారిపై చర్చ జరుగుతున్న తరుణంలో.. వూహాన్‌లో మెడిసిన్ చదువుతున్న ఓ విద్యార్థి జనవరి 25న స్వస్థలమైన భారత్‌లోని కేరళకు చేరుకున్నాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల తర్వాత గొంతు నొప్పి, జ్వరం లక్షణాలు కనిపించడంతో స్థానికంగా ఉన్న ఆస్పత్రిలో చేరడు. జనవరి 30న సరిగ్గా ఆరు నెలల క్రితం దేశంలో నిర్ధారణ అయిన మొట్టమొదటి కోవిడ్-19 పాజిటివ్ కేసు ఇది. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 8 వేల కరోనా కేసులు నమోదయ్యాయి. అయితే, భారత్‌లో నమోదైన మొదటి కేసును కలుపుకుని చైనాకు వెలుపల నమోదైనవి కేవలం ఒక శాతం కేసులు మాత్రమే. కేవలం రెండు నెలల్లోనే అత్యంత దారుణంగా ప్రభావితమైన ఇటలీ, యూకేలలో అప్పటికీ ఒక్క కేసు కూడా నమోదుకాలేదు. అమెరికాలోనూ ఆ సమయంలో కేవలం ఐదు పాజిటివ్ కేసులు మాత్రమే ఉన్నాయి.

అయితే, దేశంలో మొదటి కేసు నమోదైన సమయంలోనే వూహాన్ నుంచి వచ్చిన మరో ఇద్దరు విద్యార్థులు సైతం కరోనా బారినపడ్డారని ఫిబ్రవరి 29న అధికారులు గుర్తించారు. ఆ తర్వాత మార్చి నెలాఖరు నాటికి దేశంలో అనూహ్యంగా కరోనా సోకిన వారి సంఖ్య 1,326కు చేరింది. ఈ కేసుల్లో ఎక్కువగా మహారాష్ట్ర, ఢిల్లీ, కర్నాటకల్లో నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కరోనా కట్టడి చర్యల్లో భాగంగా లాక్‌డౌన్ విధించింది. అయినప్పటికీ కోవిడ్-19 ఉధృతి కొనసాగుతూ ఏప్రిల్ చివరినాటికి 34,886 మంది కరోనా బారినపడ్డారు. మే 30 నాటికి 1,81,860 చేరుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రభావాన్ని అంతకంతకూ పెంచుకోవడంతో జూన్ నెలాఖరుకు 5,85,795 మంది వైరస్ బారినపడ్డారు. జులై నెలలో కరోనా వైరస్ తన విశ్వరూపం చూపించటంతో బాధితుల సంఖ్య 17,49,771కి పెరిగింది. మరణాల సంఖ్య సైతం 37,390కు పెరిగింది. దేశంలోని జిల్లాల వారీగా కరోనా వ్యాప్తి గమనిస్తే.. మొత్తం 739 జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 443 జిల్లాల్లో కరోనా కేసులు నిర్ధారణ అయ్యాయి. మే నెలలో 627 జిల్లాలు, జూన్‌లో 681 జిల్లాలకు కరోనా వ్యాపించింది. ఇక జూలై నెలలో ఏకంగా 700లకు పైగా జిల్లాలకు కోవిడ్-19 వ్యాపించింది. ప్రపంచవ్యాప్తంగా కేసులు పెరుగుతున్న తరుణంలో ప్రపంచ దేశాల మొత్తం కేసుల్లో భారత్ పెరుగుదల వాటాను గమనిస్తే.. ఏప్రిల్‌లో 1.07 శాతం, మేలో 2.99 శాతం, జూన్‌లో 5.61 శాతంగా నమోదైంది. జులై చివరినాటికి రికార్డు స్థాయిలో దాదాపు 10 శాతానికి చేరింది.

దేశంలో మొదటి కేసు నమోదైనప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న కరోనా కేసుల్లో భారత్ తన వాటాను అంతకంతకూ పెంచుకుంటూ వచ్చింది. ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాల్లో నమోదైన మొత్తం కేసుల్లో 10 శాతం వాటాను భారత్ కలిగి ఉండటంతో పాటు నిత్యం నమోదవుతున్న పాజిటివ్ కేసుల్లో 20 శాతం దేశంలోనే నమోదవుతున్నాయి. దేశంలో మొదటి కేసు వెలుగు చూసిన మొదట్లో కేరళలో ఎక్కువ కేసులు ఉన్నాయి. మార్చిలోనూ దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో అధికం కేరళలోనే ఉన్నాయి. అయితే, అక్కడి సర్కారు వైరస్ వ్యాపించకుండా చర్యలు తీసుకోవడంతో కేరళలో తగ్గుముఖం పట్టింది. ఏప్రిల్ ప్రారంభం నుంచి మహారాష్ట్రలో కరోనా విజృంభణ కొనసాగుతున్నది. ఆ తర్వాత తమిళనాడు, ఢిల్లీలలో కోవిడ్-19 తన ప్రభావం పెంచుకుంటూ వస్తున్నది. ఆరో నెలలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు వ్యాపించి కల్లోలం సృష్టిస్తూ.. యావత్ భారతావనినీ ఆందోళనకు గురిచేస్తున్నది. అయితే, కేంద్రం లాక్‌డౌన్ ప్రకటించినప్పటికీ.. మాటల్లో చూపిన చొరవ.. ఆచరణలో చూపకపోవడం, లాక్‌డౌన్ అమలుకు పకడ్బంది చర్యలు తీసుకోకపోవడం, ప్రజల్లో అవగాహన కల్పించకపోవడంతోనే దేశంలో కరోనా ప్రభావం గణనీయంగా పెరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు సడలింపుల పేరుతో కరోనా సమూహ వ్యాప్తికి కారణమైన కేంద్రం.. యావత్ దేశ ప్రజానీకాన్ని ప్రమాదపుటంచున నిలబెట్టిందని చెబుతున్నారు.

## టెస్టులు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కోవిడ్-19 టెస్టులను చేయడంలో రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. పాజిటివ్ కేసులపై రాష్ట్ర ప్రభుత్వం దగ్గర సరైన లెక్కలు లేవనీ, పాజిటివ్ వచ్చి హోమ్ ఐసోలేషన్‌లో ఉన్న వారు బయట తిరుగుతున్నారన్నారు. శనివారం ఆయన టిమ్స్ , గాంధీ ఆస్పత్రులను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక లక్ష మందికి 476 మందికి టెస్టులు చేసే సామర్థ్యం ఉందన్నారు. కట్టడిలో దేశంలోని అన్ని రాష్ట్రాలు ఢిల్లీని ఆదర్శంగా తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

**ప్రయివేట్ ఆస్పత్రులపై ఫిర్యాదుల విచారణ: ఈటల**

ప్రయివేటు ఆస్పత్రులపై వస్తున్న ఫిర్యాదుల విచారణకు ఉన్నతాధికారులతో కమిటీ వేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశించారు. సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఫిర్యాదులపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు, సాధారణ పరిస్థితి కంటే పది రెట్లు ఎక్కువగా ప్రయివేటు ఆస్పత్రులు వసూలు చేస్తున్నాయని మంత్రికి తెలిపారు.

## కరోనాతో మాజీ మంత్రి మాణిక్యాలరావు మృతి

**అమరావతి :** బీజేపీ నాయకులు, మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు(59) కరోనాతో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా విజయవాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. మూడు వారాలు క్రితం కరోనా బారిన పడిన ఆయన ఏలూరు కోవిడ్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవడంతో వారం క్రితమే విజయవాడకు తరలించారు. కొద్ది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. మాణిక్యాలరావు మృతికి సీఎం జగన్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. అధికార లాంఛనాలతో మాజీ మంత్రి అంత్యక్రియలు నిర్వహించాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు. గత 20 రోజులుగా కరోనాతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మాజీ మంత్రిని కాపాడుకోలేకపోవడం దురదృష్టమని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. అతని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## త్రిపురలో ఉనికి చాటుకునేందుకు ఉగ్రవాదులు యత్నం

### తక్షణమే అణచివేయాలి : మాణిక్ సర్కార్

**అగర్తలా :** త్రిపురలో తిరిగి తమ ఉనికిని చాటుకోవాలని ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి ప్రయత్నాలను వెంటనే అణచివేయాలని అన్నారు. సీపీఐ(ఎం) కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాబోయే త్రిపుర ట్రిబ్యనల్ ఏరియాస్ అటానమస్ డిస్ట్రిక్ కౌన్సిల్(టిటిఎడిసి) ఎన్నికల సమయంలో ఉగ్రవాదులు తమ కార్యకలాపాలు పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ' ఖోవాయ్ జిల్లాలోని పలు ప్రాంతాలు, పశ్చిమ త్రిపుర జిల్లాలోని లెఫుంగా, బంగ్లాదేశ్‌కు సరిహద్దుగా ఉన్న ఉత్తర త్రిపురలోని పాణిసాగర్ సబ్ డివిజన్లలో విద్రోహ చర్యలకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయతిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది' అని అన్నారు. తక్షణమే అటువంటి ప్రయత్నాలను అడ్డుకట్ట వేయాలని కోరారు. గత లెఫ్టినెంట్ ప్రభుత్వం అమలు చేసిన విధానాలు, కార్యక్రమాలను అనుసరించడం ద్వారా ఈ తిరుగుబాటు దారులను అణచివేయవచ్చునని అన్నారు.

## ఉత్తమ్‌కు గాయం

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మోకాలికి గాయమైంది. తన ఇంట్లో మెట్ల మీది నుంచి జారి కిందపడ్డారు. చికిత్స అనంతరం ఆయన్ను 15 రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టరు సూచించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## పివి శతజయంతి ఉత్సవాలకు ప్రత్యేక వెబ్‌సైట్

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహారావు శతజయంతి ఉత్సవాలకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. శుక్రవారం హైదరాబాద్‌లో పివి శతజయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కె కేశవరావు వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఉత్సవాలకు సంబంధించిన సమగ్ర సమాచారం వెబ్‌సైట్‌లో ఉంటుందని తెలిపారు.

**ZEN TECHNOLOGIES LIMITED**
CIN: L72200TG1993PLC015939
B-42, Industrial Estate, Sananthnagar, Hyderabad, Telangana-500018

**ప్రకటన**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 30 జూన్, 2020తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్)ను పరిగణించుటకు మరియు ఆమోదించుటకుగాను 08 ఆగష్టు, 2020 శనివారం రోజున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడుతుంది. 01 జులై, 2020 నుండి కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలలో లావాదేవీల కొరకు ట్రేడింగ్ విండో మూసివేయబడినది మరియు 10 ఆగష్టు, 2020 వరకు మూసియుంటుంది మరియు 11 ఆగష్టు, 2020న తిరిగి తెరువబడుతుంది.
ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.zentechnologies.com లో మరియు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.nseindia.com లో కూడా అందుబాటులో ఉంటుంది.

for Zen Technologies Limited
సం/- హన్స్‌రాజ్ సింగ్
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్

తేది: 01-08-2020
ప్రదేశం: హైదరాబాద్

**RESPONSE INFORMATICS LTD.**
Spaces & More Business Park # 3, Madhapur, E1,5th Floor, Hyderabad-500081
CIN: L72200TGPLC025871.

31.03.2020తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఫలితాల సారాంశం
(రూ. లక్షల్లో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2020 (ఆడిట్‌చేసినవి) | ముగిసిన సంబంధిత 3 నెలలు 31.03.2020 (ఆడిట్‌చేయనివి) | ముగిసిన సంవత్సరం 31.03.2020 (ఆడిట్‌చేసినవి) | ముగిసిన సంవత్సరం 31.03.2019 (ఆడిట్‌చేసినవి) |
|---|---|---|---|---|
| ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర) | 42.93 | 15.50 | 154.45 | 52.99 |
| పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) | (51.46) | (1.47) | (57.63) | 3.80 |
| పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత) | (51.46) | (1.47) | (57.63) | 3.80 |
| సంవత్సరానికి ఆదాయం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం నికర పన్ను | (51.46) | (1.47) | (57.63) | 3.80 |
| ఈక్విటీ వాటా మూలధనం | 597.64 | 597.64 | 597.64 | 597.64 |
| రిజర్వులు( గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) | (226.14) | (167.53) | (226.14) | (167.53) |
| వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్ | (0.01) | (0.02) | (.01) | 0.06 |
| వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్ | (.01) | (0.02) | (.01) | 0.06 |

గమనికలు: (1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలు చేయబడిన ఆడిట్‌చేసిన ఫలితాల వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు ఈ సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31.07.2020న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.responseinformaticsltd.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉన్నాయి. (2) ప్రస్తుత కాలవ్యవధుల వర్గీకరణను నిర్ధారించుటకు అవసరమైనచోట గత కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్ చేయబడినవి.

For RESPONSE INFORMATICS LIMITED
సం/- భువనేశ్వరి సీతారామన్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-07-2020